PEOPLES PULSE

*an ear to the ground*

# తెలుసుకుందాం ... తెలుగునాడి గెలుపుగా మలుచుకుందాం !

ప్రజాస్వామ్యంలో ప్రజలే సర్వసత్తాక ప్రభువులు. వారి తీర్పే అంతిమం. అందుకని వారి మనోగతం ఎల్లవేళలా ముఖ్యం. జనం మనసెరిగి మసులుకోవడం పాలకులకు ముఖ్యం. ప్రభుత్వాల కర్తవ్యం. జనాభిమతమే రాజకీయ పార్టీలకు ఊపిరి. దాన్ని బట్టే పార్టీల చీకటి-వెలుగులు. ప్రజలకు సంబంధించిన విషయాల్లో కనిపించేది - వినిపించేదే అన్నివేళలా వాస్తవం కానక్కర లేదు. బయట ప్రచారం జరిగేదంతా జనాభిప్రాయం అనుకోవడం పొరపాటు!

ప్రజానాడి అనుకున్నంత తేలిగ్గా తెలిసేది కాదు. నిరంతర పరిశీలన, లోతైన అధ్యయనం, సాపేక్షంగా ఉండే అనేకానేక అంశాల్ని సమ్మిళితం చేసి శాస్త్రీయంగా విశ్లేషించడం ద్వారానే జనం మనోగతం తెలిసేది. వీటన్నింటికి మించి నిజాన్ని నిజంగా స్వీకరించి నిర్భయంగా వెల్లడించే నిజాయితీ ఉంటే తప్ప జనం నాడి పట్టడం అంత సులువైన అంశం కాదు. అది మేం చేస్తాం. చేస్తున్నాం. గత పుష్కర కాలంగా చేస్తూనే ఉన్నాం. ప్రామాణికమైన పలు శాస్త్రీయ పద్ధతులు, విధానాలు అనుసరించి జనం మనోగతాన్ని సేకరిస్తున్నాం. ముఖ్యమైన వివిధ ఎన్నికల వేళ క్షేత్రస్థాయికి వెళ్లి మేం నిర్వహించిన పలు సర్వేలు ఖచ్చితమైన సమాచారాన్నే రాబట్టాయి. తర్వాత వెల్లడయిన ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. ఈ విషయాన్ని 'పీపుల్స్ పల్స్' రికార్డులే ధృవీకరిస్తున్నాయి.

జనంలోకి వెళ్లి, జనంతో మమేకమై.... వాస్తవికంగా వారి మనసుని గ్రహించి విశ్లేషించడమే 'పీపుల్స్ పల్స్' విజయరహస్యం. ఎం.బి.ఏ.లు, ఐఐటీలు, ఐఐఎంల నుంచి వచ్చిన మేధావి వర్గమైతేనే సర్వే కనికట్టుతో ఏదో మాయచేసి, మర్మం చూపిస్తారనే ప్రచారపటాటోపం కాదు మాది. అటువంటి భ్రమల్ని మేం ఇతరులకు కల్పించం, మాకు మేం విశ్వసించం. అన్ని ప్రయోగాలకు ప్రజాక్షేత్రమే 'పీపుల్స్ పల్స్' కార్యస్థలం. సమాజపు విభిన్న పార్శ్వాలకు ప్రాతినిధ్యం వహించే సగటు యువతరమే మా కార్యకర్తలు. అలుపెరుగని శ్రమశక్తే వారి పెట్టుబడి. విద్యార్థి సంఘాల స్థాయి నుంచి ప్రజా ఉద్యమాల వరకు నిరంతరం జన సమూహాల్లో భాగమై గడించిన విశేషానుభవమే వారి మూలధనం. సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో ఉండి, ప్రతి పరిణామాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్న బృందం కనుసన్నల్లో పనిచేయడం వారి విధి. సమాజంలోని అన్ని వయసుల, వర్గాల, నేపథ్యాల వారిని కలిసి వ్యక్తిగత అభిప్రాయాలు సేకరిస్తాం. సామూహికంగా ప్రజలెదుర్కొంటున్న సమస్యల్నీ తెలుసుకుంటాం. వాటి విషయంలో జనమేం కోరుకుంటున్నారో రాబట్టి విశ్లేషిస్తాం. ప్రభుత్వాల విధాన నిర్ణయాలు, ఏ ప్రజల్ని ప్రభావితం చేస్తున్నాయి? ప్రజాస్పందన ఏమిటనేదీ నిక్కచ్చిగా తేలుస్తాం. రాజకీయ పార్టీలకు-జనాభిమతానికీ మధ్య తేడాల్ని గుర్తిస్తాం. వాటిని పూడ్చడానికేం కావాలో పసిగడతాం. ఎవరేం చేస్తే జనంతో అంతరాలు తగ్గుతాయి, అదే సమయంలో పెరుగుతాయో కూడా గ్రహిస్తాం.

Flat No: 402, Surabi Complex, Opp. Lotus Hospital, Lakdikapool, Hyderabad-4

email: peoplespulse.hyd@gmail.com

**PEOPLES PULSE**
*an ear to the ground*

రెండు తెలుగు రాష్ట్రాల్లో మాకు విస్తృతమైన వ్యవస్థ, సుదీర్ఘమైన అనుభవం ఉన్నాయి. ఇక్కడి సాంస్కృతిక - సామాజిక జీవన స్థితిపైనే కాకుండా భౌగోళిక, రాజకీయార్థిక పరిస్థితులపైనా పట్టుంది. మా బృందంలోని సీనియర్లు గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడి సామాజిక, రాజకీయ పరిణామాలకు ప్రత్యక్ష సాక్షులు. సునిశితంగా పరిశీలిస్తున్న వారే! అయినా, ప్రతి చిన్న విషయాన్నీ జాగ్రత్తగా పరిశీలిస్తూ, శాస్త్రీయంగా విశ్లేషించే అణకువా మాకుంది. ఒక వృత్తి సంస్థగా మీ అవసరాలు తీర్చడం ఎంత ముఖ్యమో, మా విశ్వసనీయతను సుస్థిరంగా నిలుపుకోవడమూ మాకు అత్యవసరం. ఎన్నికల సర్వేలు, విశ్లేషణలు, నివేదికలు ఇచ్చే క్రమంలో ప్రతి అంశాన్నీ అన్ని కోణాల్లో ధృవీకరించుకోవడం ఒక పనిగా కాకుండా, కర్తవ్యంగా భావిస్తాం. ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాం.

**మేం మిమ్మల్ని గెలిపిస్తామని చెప్పం . . .**

**కానీ ఏం చేస్తే మీరు గెలవగలరో చెబుతాం . . .**

**మీ ప్రత్యర్థిని ఓడిస్తామని మీకు మేం హామీ ఇవ్వం . . .**

**కానీ, వారు ఓడటానికి దారితీసే పరిణామాలేవో మీకు వివరిస్తాం. . .**

అద్దం అబద్దం ఆడదు. ఉన్న ప్రతిబింబాన్నే చూపుతుంది. అదే విధంగా 'పీపుల్స్ పల్స్' క్షేత్రస్థాయిలో ఉన్నది ఉన్నట్లుగా, చూసినది చూసినట్లుగా మీకు సమాచారాన్ని అందిస్తుంది. అదే మా ప్రత్యేకత. జనం మనోగతమేంటి? వారేమనుకుంటున్నారు? ఏం ఆశిస్తున్నారు? మీ స్థితిగతులేంటి? ప్రచారానికి - వాస్తవానికి మధ్య అంతరం ఉందా? ఉంటే, ఏంటది? తదితర విషయాలన్నీ మా పరిధి అంశాలే. జనానికీ, మీకు మధ్య అంతరాన్ని తగ్గించే ప్రతి సమాచారం, సలహా, సూచనా. . . మేం మీకందిస్తాం. ఇది శాస్త్రీయంగా జరిపే మా లోతైన కృషి నుంచి లభించే విలువైన 'పీపుల్స్ పల్స్'...

*ఇక నిర్ణయం మీదే . . . .*

**- పీపుల్స్ పల్స్**

Flat No: 402, Surabi Complex, Opp. Lotus Hospital, Lakdikapool, Hyderabad-4
email: peoplespulse.hyd@gmail.com